# First prize in SPARK-12

Venue: Intell Engg college,Ananthapur

Date:28-09-2012



## First prize in Paper Presentation

**BalaKrishna & Sudhakar**

### జాతీయస్థాయిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి

కురబలకోట, అక్టోబర్ 4 (ఆన్‌లైన్): కురబలకోట మండలం అంగళ్లు వద్దనున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారు. అనంతపురం ఇంటెల్ క్యూఎల్ ఇంజనీరింగ్ కళాశాలలో స్పార్క్-12 జాతీయస్థాయి సదస్సులో ఎంసీఏ ఫైనలియర్ విద్యార్థులు బాలకృష్ణారెడ్డి, సుధాకర్ మొబైల్‌ఫోన్ క్లొనింగ్ అనే అంశంపై పరిశోధనాపత్రాన్ని సమర్పించారు. దీని ద్వారా సిమ్‌కార్డులోని నకిలీలను సులభంగా గుర్తించవచ్చన్నారు. ఐలాసిటీ, ఐలాసిటీ ట్రాప్, రోడియో ఫ్రీక్వెన్సీ, సింగిల్‌ప్రింట్, ప్రొఫైలింగ్ అనే అంశాలను ఉపయోగించి దీన్ని గుర్తించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సమర్పించిన ఈ పత్రానికి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసులరెడ్డి, విభాగాధిపతి సుధీర్ అభినందించారు.



బహుమతి సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపల్, విభాగాధిపతి

పరిశోధనాత్మక కథనంలో

### మిట్స్ విద్యార్థులకు బహుమతి

**కురబలకోట, న్యూస్‌టుడే:** పరిశోధనాత్మక కథన సమర్పణలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎంసీఏ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఎంసీఏ చివరి సంవత్సరం చదువుతున్న సుధాకర్, బాలకృష్ణారెడ్డిలు మొబైల్ నంబర్ చోరీని అరికట్టే అంశంపై పరిశోధనాత్మక కథనం రూపొందించారు. 'మొబైల్ ఫోన్ క్లోనింగ్' అనే పేరుతో ఇటీవల అనంతపురంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇటీవల జరిగిన 'స్పార్క్-12' సదస్సులో సమర్పించారు. సిమ్‌కార్డు నంబర్‌ను అపహరించి అదే నంబరుతో నకిలీని తయారు చేస్తారు. ఇలాంటి నకిలీలను వెలాసిటీ ట్రాప్, రేడియో ఫ్రీక్వెన్సీ ఫింగర్ ప్రింట్, ప్రొఫైలింగ్ విధానాల ద్వారా అరికట్టవచ్చునని పరిశోధనాత్మక కథనం ద్వారా నిరూపించారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కథనం ప్రథమ బహుమతి సాధించింది. ఈమేరకు ఆవిద్యార్థులను గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, విభాగాధిపతి డాకర్ సుదీర్‌కుమార్‌లు అబినందించారు

# ALL FIRST prizes and one 2nd Prize in National Level Symposium

Venue: Sri Sai College of IT & Management, KADAPA

Date: 17 March, 2012



## Paper presentation

**First Prize**

**B.Lakshmi Bhargavi**

**M.N.Padma Pavithra**



## Technical quiz

**First Prize**

**B.Lakshmi Bhargavi**

**M.N.Padma Pavithra**

**T.Gurunadh**



## Debugging

**First Prize**

**B.Lakshmi Bhargavi**

**M.N.Padma Pavithra**

**T.Gurunadh**

**I.Sree Maha Lakshmi**

## Technical quiz : Second prize



**T.Gurunadh**

**I.Sree Maha Lakshmi**

# Won 2 prizes in Technical Symposium

Venue: Sri Krishna Devaraya Engineering College, GOOTY

Date: 20 August, 2012







## Paper presentation

**First Prize:**

**M.N.Padma Pavithra**

## Technical quiz

**First Prize:**

**R.Adinarayana & V.Tharaka RamaRao**

**Paper Cutting:**



Andhrajyothy 24-08-12

### జాతీయస్థాయిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కళాశాల నిర్వాహకులు

కురబలకోట, ఆగస్టు 23 (ఆన్‌లైన్): కురబలకోట మండలం అంగళ్లు సమీపంలో వున్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారు. కళాశాలలో ఎంసీఏ చివరి సంవత్సరం విద్యార్థులు పద్మపవిత్ర, తారకరామారావు, ఆదినారాయణ అనంతపురం జిల్లా గుత్తిలోని శ్రీక్రృష్ణదేవరాయ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన టెక్‌విజన్-2కె12లో పాల్గొన్నారు. కాగా విద్యార్థిని పద్మపవిత్ర సెక్యూరిటీ ఇన్ మొబైల్ డేటాబేస్ట్ సిస్టమ్ ఉపయోగించి మొబైల్‌ఫోన్‌లోని సమాచారినికి భద్రత కల్పించే అంశాలను విశదపరిచింది. అలాగే ఆదినారాయణ, తారకరామారావు సీ, సీ ప్లస్‌ప్లస్, డీబీఎంఎస్‌పై నిర్వహించిన క్విజ్‌లో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించారు.విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్ ఎన్.విజయ్‌భాస్కర్‌చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసులురెడ్డి, విభాగాధిపతి బి.సుధీర్ అభినందించారు.



SAKSHI 24-08-12

### టెక్ విజన్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న మిట్స్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

కురబలకోట, న్యూస్‌లైన్:

అనంతపురం జిల్లా గుత్తి శ్రీకృష్ణదేవరాయ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ విజన్‌పై జరిగిన పోటీల్లో మదనపల్లె సమీపంలోని అంగళ్లు మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కంప్యూటర్ కోర్సుల్లోని సీ, సీ ప్లస్‌ప్లస్, డీబీఎంఎస్‌పై ఈ పోటీలు జరిగాయి. మిట్స్ ఎంసీఏ విభాగం విద్యార్థులు తారకరామారావు, ఆదినారాయణ మొదటి బహుమతి సాధించారు. క్విజ్ పోటీల్లోనూ వారు రాణించారు. వారిని ప్రిన్సిపాల్ కే.శ్రీనివాసరెడ్డి, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సుధీర్ ప్రశంసించారు.



VAARTA 24-08-12

### టెక్ విజన్-2కె-12లో సత్తా చాటిన మిట్స్

మదనపల్లె, ఆగస్టు 23 ప్రభాతవార్త :

కురబలకోట మండలం అంగళ్ళులోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎంసిఏ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు టెక్ విజన్-2కె-12 ప్రదర్శనలో విశేష ప్రతిభ కనపరిచి బహుమతులు పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం అనంతపురం జిల్లా గుత్తిలోని శ్రీ కృష్ణదేవరాయ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసిఏ విభాగం నిర్వహించిన టెక్ విజన్-2కె 12లో పత్రిక పదర్శన, క్విజ్ పోటీలలో మిట్స్ కళాశాలకు చెందిన ఎంసిఏ విద్యార్థులు పద్మపవిత్ర, తారకరామారావు, ఆదినారాయణలు మొదటి బహుమతి పొందారన్నారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి సుమారు 200మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా మిట్స్ విద్యార్థులు బహుమతులు అందుకొన్నారన్నారు. విద్యార్థుల ప్రతిభపై ప్రిన్సిపాల్, విభాగాధిపతి డాక్టర్ బి.సుదీర్, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

# First Prize In Technical Quiz

Venue: Srinivasa Institute of Technology& Management, Chittoor

Date: 09th August 2012



**First prize in Technical quiz: Naryana Reddy**

**Paper Cuttings**



ANDHRAJYOTHY 15-08-12

## జాతీయస్థాయి పోటీలో 'మిట్స్' విద్యార్థి ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న శ్రీనివాసులురెడ్డి, సుధీర్

కురబలకోట, ఆగస్టు 14(ఆన్‌లైన్): ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన జాతీయస్థాయి పోటీల్లో కురబలకోట మండలంలోని 'మిట్స్' ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ప్రతిభ కనబరచి మొదటి బహుమతిని సాధించాడు. ఇటీవల చిత్తూరు శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ కళాశాలలో ట్రాఫిక్ ఆన్-2012 పేరిట జాతీయస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో సి, సి-ప్లస్, జావా, ఒరాకిల్ ఇతర ఆపరేటింగ్ సిస్టమ్ లకు సంబంధించి క్విజ్ నిర్వహించారు. పోటీల్లో మిట్స్‌లో ఎంసీఏ ఫైనల్ ఇయర్‌కు చదువుతున్న నారాయణ రెడ్డి ప్రతిభ కనబరచి మొదటి బహుమతిని సాధించాడు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మంగళవారం ప్రిన్సిపల్ కె.శ్రీనివాసులురెడ్డి తదితరులు అభినందించారు.



EENADU 15-08-12

## జాతీయస్థాయి పోటీల్లో మిట్స్ విద్యార్థి ప్రతిభ

**కురబలకోట, న్యూస్‌టుడే:** చిత్తూరు ఎస్వీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో ఇటీవల జరిగిన 'సోసిరాస్ఫ్-12' జాతీయస్థాయి కార్యక్రమంలో మిట్స్ విద్యార్థి ప్రతిభ చూపాడు. సి, ఒరాకిల్, జావా తదితర అంశాల్లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎంసీఏ చివరి సంవత్సరం చదువుతున్న నారాయణరెడ్డి ప్రథమ బహుమతి సాధించాడు. రాష్ట్రవ్యాప్తంగా రెండు వందల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో మిట్స్ విద్యార్థికి ప్రథమ బహుమతి రావడంతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి విభాగాధిపతి డాక్టర్ సుధీర్‌కుమార్ మంగళవారం అభినందించారు.

విద్యార్థికి ప్రశంసపత్రం అందజేస్తున్న దృశ్యం

# Triumph in National Level Competition

## Venue: SIETK, PUTTUR,

## Date: 10-03-2012



| Technical Quiz | Paper presentation |
|---|---|
| First prize | Second prize |

**B.Lakshmi Bhargavi**

**M.N.Padma Pavithra**

**Paper Cuttings**



EENADU 14-02-2012

బహుమతి సాధించిన విద్యార్థినులతో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్వో లోకనాథం

**ఎంసీఏ విద్యార్థినుల ప్రతిభ**

**అంగళ్లు (కురబలకోట), న్యూస్‌టుడే:** పుత్తూరు సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. 'సిద్ధార్థ క్వెస్ట్-12' పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంసీఏ విద్యార్థినులు బి.లక్ష్మీభార్గవి, ఎం.ఎన్.పద్మపవిత్రలు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ న్యూరల్ నెట్‌వర్క్' అనే పరిశోధనాత్మక కథనం సమర్పించారు. మనిషిలోని మేధస్సును కంప్యూటర్‌లో పొందుపరచి భవిష్యత్తు తరాలకు అతని తెలివితేటలను అందించడమే దీని సారాంశం. ఈ కథనానికి ద్వితీయ బహుమతి, క్విజ్ పోటీలకు ప్రథమ బహుమతి వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆ విద్యార్థినులను కళాశాల యాజమాన్యం అభినందించారు.



ANDHRAJYOTHY 14-02-2012

**జాతీయస్థాయిలో మిట్స్ విద్యార్థుల ప్రతిభ**

కురబలకోట, మార్చి 13(ఆన్‌లైన్): మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభను కనబరచారు. కళాశాల ఎంసీఏ విభాగం ద్వితీయ సంవత్సరానికి చెందిన బి.లక్ష్మీభార్గవి, పద్మపవిత్రలు క్విజ్ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించారు. పుత్తూరు సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ జరిగిన సిద్ధార్థ క్వెస్ట్ 2012లో ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్ అండ్ న్యూరల్ నెట్‌వర్క్స్ అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ అంశాన్ని ఉపయోగించి మానవుని మెదడు ఆలోచింపజేసే అనేక అంశాలను యంత్రాలలో పొందుపరచి యంత్రం మనిషిలాగే పనిచేస్తుందని నిరూపించారు. అంతేకాకుండా ఇతర రంగాలైన అంతరిక్ష పరిశోధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్, హాస్పిటల్స్, తదితర వాటిలో ఈ అంశాన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారని నిరూపించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్